# సాయిసూర్య దినపత్రిక కథనానికి అధికారుల స్పందన

## డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన అధికారులు

## హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు



తుర్కయంజాల్,సూర్య టుడే : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో పడకేసిన పారిశుధ్యం పేరుతో సాయిసూర్య దిన పత్రికలో గురువారం ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికా రులు స్పందించారు. తమ సిబ్బందితో కలిసి హుటాహుటిన డ్రైనేజీ పనులకు మరమ్మతులు చేపట్టారు. గత వారం రోజులుగా రోడ్డుపై పారుతున్న మురుగునీటి దుర్వాసనతో ప్రజలు ఎంతగానో ఇబ్బంది పడ్డారు. సాయిసూర్య దినపత్రిక కథనంతో అధికారులు స్పందించిపనులుచేపట్టడంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

# పుర అభివృద్ధికి ప్రజల సహకరించండి



తుర్కయంజాల్,సూర్యటుడే:తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని ప్రతి ఒక్కరూ సకాలంలో ఇంటి, వ్యాపార పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి అన్నారు. కమిషనర్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరం ఇంటి పన్నులు చెల్లించని వారు త్వరగా చెల్లించాలని లేనియెడల జరిమానాలు తప్పవన్నారు.సకాలంలో ఇంటి పన్నులు వ్యాపార లైసెన్సులను చెల్లించడం ద్వారా పుర పరిధిలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు..పన్నులు చెల్లించని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

# పింగళి శ్రీపాల్ రెడ్డి గెలుపు కోసం పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన్న - మేకల జానా రెడ్డి



చండూర్ ఫిబ్రవరి 27 (సూర్య టుడే):
ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా చండూరు మండల హెడ్ కోటర్ అయినటువంటి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల లో జరుగుతున్న ఎలక్షన్స్‌కి పిఆర్‌టియుటి ఎస్ మండల శాఖ పక్షాన పింగళి శ్రీపాల్ రెడ్డి విజయం కోసం ఆర్గనైజ్ చేస్తూ టెంట్ వద్ద ఉన్నటువంటి మండల పిఆర్టియు శ్రేణులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల శాఖ అధ్యక్షులు ఎడ్ల బిక్షం, ప్రధాన కార్యదర్శి మాధగోని వెంకటేశ్వర్లు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పెల్లి యాదగిరి, మండల అసోసియేట్ అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, రాపోలు యాదగిరి. ఈ శిబిరాన్ని పి ఆర్ టి యు టీ ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానా రెడ్డి సందర్శించడం జరిగింది.

# చింతకుంట్ల గ్రామంలో కబడ్డీపోటీలు





కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ టూ డే ఫిబ్రవరి 27
కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా అంగరంగ వైభవాలతో మహాశివరాత్రి ఉత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ యువకులు కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది. ఆర్గనైజర్లు కావట్టి వెంకటేష్ యాదవ్, వెంకటాచారి, బొంత వేణు టీం మొదటి బహుమతి 3000 రూపాయలు రెండవ బహుమతి శ్రీశైలం టీం 2000 రూపాయలు ఈ ప్రైజ్ మనీ బచ్చనమోని జోగయ్య యాదవ్ ఇవ్వడం జరిగింది. కబడ్డీ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి షీల్డ్ పంది హరికృష్ణ ఇవ్వడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో: మాజీ సర్పంచ్ పంది రుద్రమ్మ శీను, శవ వెంకటయ్య, ఆంజనేయులు, శ్రీరాములు, రామకృష్ణ, అనిల్, ఎల్లయ్య, కృష్ణ, వెంకటయ్య, సైదులు, వినోద్, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# కనుల పండుగగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

- బియన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి దంపతులు
- వేలాది మంది భక్తులు వీక్షించారు
- శివుని తమ కోర్కెలను తీర్చాలని మొక్కుకున్నారు
- భక్తులకు అన్నదాన కార్యక్రమం
- ముఖ్యఅతిథిగా డిసిసిబి కొత్త కురుమ సత్తయ్య



యాచారం సూర్య న్యూస్ ( ఫిబ్రవరి 27): మండల పరిధిలో నంది వనపర్తి లో సిద్దేశ్వర ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణ మహోత్సవం బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి దంపతులు కనుల పండుగగా వైభవంగా నిర్వహించారు. గురువారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా డిసిసిబి కొత్త కుర్మ సత్తయ్య హాజరయ్యారు. వారి కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులు తమ కోర్కెలను తీర్చాలని మొక్కుకున్నారు. వేలాదిమంది భక్తులకు బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సిద్వేశ్వర ఆలయం అభివృద్ధికి కృషి జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం శివపార్వతుల కళ్యాణం, అన్నదాన కార్యక్రమం, చేయడం ద్వారా ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ, కొంగళ్ళ జోగి రెడ్డి, కాళ్ళ జంగయ్య, పంది సుధాకర్, కొంగరి లింగం, పాల్గొన్నారు.

# ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిలో బీసీజీ టీకాలపై అవగాహన

- జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పాపారావు



యాచారం సూర్య న్యూస్ ( ఫిబ్రవరి 27): ఇబ్రహీంపట్నం ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిలో బీసీజీ టీకాలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. గురువారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పాపారావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ... భవిష్యత్తులో క్షయ వాది ప్రబలకుండా బీసీజీ టీకాలు వేయించుకోవాలని ప్రజలకు సూచించారు. క్షయ వ్యాధి నిర్మూలన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపాదికంగా చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ బీసీజీ టీకాలు 60 సంవత్సరాల పైబడిన వృద్ధులు, మద్యం సేవించేవారు, పొగాకు తాగేవారు, పోషకాహారం లోపం ఉన్నవారు, షుగర్ వ్యాధిగ్రస్తులు, ఇంతకుముందే టీబీ వ్యాధి సోకిన వాళ్ళు బీసీజీ టీకాలు తీసుకోవాలని ప్రజలను కోరారు, బీసీజీ టీకాల కోసం సంబంధిత పిహెచ్సి కేంద్రాలలో వైద్యులను తప్పనిసరిగా సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సుధా మాధవి, పిఎండిటి సూపర్వైజర్ శ్రీనివాస్, డిపిఎం విల్సన్, డివిజన్ డాక్టర్లు, సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండుగగా శివపార్వతుల కళ్యాణం





- బియన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి దంపతులు
- వేలాది మంది భక్తులు వీక్షించారు
- శివుని తమ కోర్కెలను తీర్చాలని మొక్కుకున్నారు
- భక్తులకు అన్నదాన కార్యక్రమం
- ముఖ్యఅతిథిగా డిసిసిబి కొత్త కురుమ సత్తయ్య

యాచారం సూర్య న్యూస్ ( ఫిబ్రవరి 27): మండల పరిధిలో నంది వనపర్తి లో సిద్దేశ్వర ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణ మహోత్సవం బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి దం పతులు కనుల పండుగగా వైభవంగా నిర్వహించారు. గురువారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా డిసిసిబి కొత్త కుర్మ సత్తయ్య హాజరయ్యారు. వారి కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చారు. భక్తులు తమ కోర్కెలను తీర్చాలని మొక్కుకున్నారు. వేలాది మంది భక్తులకు బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సిద్వేశ్వర ఆలయం అభివృద్ధికి కృషి జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం శివపార్వతుల కళ్యాణం, అన్నదాన కార్యక్ర మం, చేయడం ద్వారా ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ, కొంగళ్ళ జోగి రెడ్డి, కాళ్ళ జంగయ్య, పంది సుధాకర్, కొంగరి లింగం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

- మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు
- నందీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు
- భక్తులకు అన్నదాన కార్యక్రమం



యాచారం సూర్య న్యూస్ (ఫిబ్రవరి 27). యాచారం మండల పరిధిలో నంది వనపర్తి గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా పురస్కరించుకొని శివపార్వతుల రథోత్సవం వైభవంగా జరిగింది. గురువారం అనంతరం మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ప్రతి శివరాత్రికి శివపార్వతుల కళ్యాణం, రథోత్సవం వైభవంగా జరగడం. చుట్టుముట్టు జిల్లాల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. వేలాదిమంది భక్తులకు మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏటా శివపార్వతులను ఉపవాస దీక్షలతో తమ కోరికలను తీర్చుకునేందుకు తమ మొక్కులను చెల్లించుకుని సుఖశాంతులతో ఉంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలం దరికీ సుఖ సంతోషాలతో పాడిపంటలతో జీవించాలని ఆయన శివపార్వతులను కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మూడేడ్ల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, మాజీ ఎంపిటిసి మోటే శ్రీశైలం, గడల అనంతం, పోలముని రామకృష్ణ యాదవ్, జయప్రకాష్, నర్ర భాష తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న టిపిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ టు డే ఫిబ్రవరి 27
మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సొంత గ్రామము చింతకుంట్లలో ఉన్న రామలింగేశ్వర స్వామి శివాల యాన్ని సందర్శించి,స్వామి వారిని దర్శించుకోని వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ సకుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి.ఈ సందర్భంగా వేణుధర్ రెడ్డి మాట్లాడుతూ ఆ పరమశివుని కరుణా కటాక్షాలతో ఉమ్మడి చింతకుంట్ల గ్రామ ప్రజలతో పాటు మల్లేపల్లి మండలము మరియు దేవరకొండ నియోజకవర్గ ప్రజలపైఉంటూప్రజలంతాసుభిక్షంగాఉండాలని వేణుధర్ రెడ్డి ఆకాంక్షించారు.

# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 27
యువతి యువకులు మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి అన్నారు.నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఒక్క యువతీ యువకులు మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.1వతేదీ శనివారంఉదయం 10 గంటలకు టాస్క్ తెలం గాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ అండ్ నాలెడ్జ్ అనే సంస్థ వారు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో మెగా జాబ్ మేళా ను నిర్వహించి 18 కి పైగా కంపెనీలు 4000 లకు పైగా ఉద్యో గాలతో ఈ ప్రాంత యువతీ యువకుల నిరుద్యోగాన్ని రూపుమా పడానికి కృషి చేస్తున్నారు. కావున ఈ సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేదిక ప్రమిద కన్వెన్షన్ హాల్ బొంగులూరు ఓ ఆర్ ఆర్.విద్యార్హత: పదవ తరగతిబీ ఐటిఐ బీ ఇంటర్మీడియట్‌బీ బి. ఈ/బీ.టెక్. వయస్సు 18-35 సంవత్సరాలు కలిగి ఉండాలన్నారు.

# కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి తన వంతు గా సహాయం చేస్తున్న - ఇర్గి రామన్న



చండూర్ ఫిబ్రవరి 27 (సూర్య టుడే):
చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట గ్రామంలో 4 వ, 5 వ వార్డులో కంటి ఆపరేషన్ చేయించుకుని వచ్చిన పెద్దల కు చండూర్ మున్సిపల్ నాలుగో వ వార్డు ఇర్గి రామన్న పండ్లు, బెడ్ ప్యాకెట్లు ఇచ్చి కండ్లను జాగ్రత్తగా చూసుకోవాలి అని చెప్పుతూ, టైం కు కండల్లో డ్రాప్స్ వేసుకొని మంచిగా రెస్ట్ తీసుకోన్ని మంచిగా ఉండాలని, డాక్టర్లు చెప్పిన జాగ్రత్తలు, సూచనలు, సలహాలు పాటించాలని ఆయన అన్నారు. ఆపదలో ఉన్నవారికి నా వంతుగా సహయ సహకారాలు అందజేస్తానని చెప్పారు. ఈ విధంగా చేయడం వల్ల నాకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. కంటి ఆపరేషన్ చేయించుకున్న వారు ఇర్గి రామన్న కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అయితగొని లక్ష్మీపతి, పులిజాల యాదయ్య, గండు రమాదేవి, సిలువేరు బిక్షపతి, బొల్లం శంకర్, ఇడికూడా వెంకన్న , ఇరిగి వెంకటేశం, ఇరిగి గోపి, ఇరిగి రాఖి, తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి ఉత్సవాలు

## బండలాగుడు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 27): మహాశివరాత్రి పండగ పురస్కరించుకొని ప్రతి ఏటా సాంప్రదాయాంగా బండలాగుడు కార్యక్రమం నిర్వహిస్తున్నారని కేశంపేట మండలం మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ నాయకురాలు విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. కేశంపేట మండలంలోని ఆల్వాల గ్రామంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సల సందర్భంగా గురువారం నిర్వహించిన ఎద్దులతో బండలాగుడు పోటీలను కొబ్బరికాయ కొట్టి ఉత్సాహంగా ప్రారంభించారు. కార్యక్రమంలో కేశంపేట మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి పాల్గొన్నారు. ప్రతి ఏడాది గ్రామంలో ఘనంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేష్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, పల్లె ఆనంద్, భాస్కర్ గౌడ్, పాల్గొన్నారు.

## శ్రీ సంగమేశ్వర ఆలయంలో అన్నదాన వితరణ



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 27 మహాశివరాత్రి పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం శ్రీ సంగమేశ్వర ఆలయంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు నాయిని సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఏసిపి కెపివి రాజు, టిటిడిపి రాష్ట్రకార్యదర్శి జెలమోని రవీందర్ తోపాటు వివిధ పార్టీల నేతలు. బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్, సెన్సార్ బోర్డ్ సభ్యులు బోసుపల్లి ప్రతాప్, బూడిద నర్సింహారెడ్డి, ముత్యాల రాజు, గరిగే రవి గౌడ్, తాళ్ల మహేష్ గౌడ్ తదితరులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న టిపిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ టు డే ఫిబ్రవరి 27 మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సొంత గ్రామము చింతకుంట్లలో ఉన్న రామలింగేశ్వర స్వామి శివాలయాన్ని సందర్శించి,స్వామి వారిని దర్శించుకోని వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ సకుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి.ఈ సందర్భంగా వేణుధర్ రెడ్డి మాట్లాడుతూ ఆ పరమశివుని కరుణా కటాక్షాలతో ఉమ్మడి చింతకుంట్ల గ్రామ ప్రజలతో పాటు మల్లేపల్లి మండలము మరియు దేవరకొండ నియోజకవర్గ ప్రజలపై ఉంటూ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేణుధర్ రెడ్డి ఆకాంక్షించారు.

## పుర అభివృద్ధికి ప్రజల సహకరించండి



తుర్కయంజాల్,సూర్యటుడే :తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని ప్రతి ఒక్కరూ సకాలంలో ఇంటి, వ్యాపార పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి అన్నారు. కమిషనర్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరం ఇంటి పన్నులు చెల్లించని వారు త్వరగా చెల్లించాలని లేనియెడల జరిమా నాలు తప్పవన్నారు.సకాలంలో ఇంటి పన్నులు వ్యాపార లైసెన్సులను చెల్లించడం ద్వారా పుర పరిధిలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు..పన్నులు చెల్లించని వారిపై చర్యలుతీసుకుంటామన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల్లు



చందూర్ ఫిబ్రవరి 27 (సూర్య టుడే): వరంగల్ - ఖమ్మం - నల్గొండ జిల్లాలలో టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గట్టుప్పల్ మండల కేంద్రము లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ బూత్ 180 లో గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎన్ని క పోలింగ్ జరిగింది. మొత్తం 21 మంది ఓటర్లకు గాను 13 మంది పురుషులు, 8 మంది మహిళల ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాములు,ఎస్సైగుత్తావెంకటరెడ్డి,కార్యదర్శిషఫీ, ఎలక్షన్ ఆఫీసర్, పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

# నందిగామలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సుడిగాలి పర్యటన









- **బుగ్గొనిగూడ, బండొనిగూడ, చెగూరు,వెంకమ్మ గూడ, మామిడిపల్లీ,వీర్లపల్లి గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

(నందిగామ సూర్య టుడే ఫిబ్రవరి 27)

నందిగామ మండలలోనిని బుగ్గొనిగూడ, బండొని గూడ, చెగూరు,వెంకమ్మ గూడ , మామిడిపల్లీ, వీర్లపల్లి గ్రామాల్లో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి సుడిగాలి పర్యటన చేసి ఆ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ పర్యటనలో భాగంగా మొదట బగ్గోనిగూడ గ్రామంలో జడ్పీ జనరల్ ఫండ్ ద్వారా మంజూరైన మహిళ సమాఖ్య భవనం శంకుస్థాపన (10.0 లక్షలు) , ఆ తర్వాత బండొనిగూడ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనుల (20.0 లక్షలు) శంకుస్థాపన ,చెగూర్ గ్రామంలో ఎస్సీ కాలనీ లో సి. ఆర్.ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరి అయిన సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను (18.25 లక్షలు),వెంకమ్మ గూడ గ్రామంలో మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పంజూరి అయిన గ్రామ పంచాయతీ భవనం (20.0 లక్షలు), సి. ఆర్.ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరి అయిన సీసీ రోడ్డు పనుల (9.5 లక్షలు), మామిడి పల్లి గ్రామంలో అంతర్గత సిసి రోడ్ నిర్మాణ పనులు (9.0 లక్షలు), అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను(15.0 లక్షలు ) షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజక వర్గంలో పెండింగ్ లో ఉన్న రొడ్డులను మంజూరి చేయించి ఒక్కొకటిగా పూర్తి చేస్తున్నాము అని తెలిపారు. నియోజక వర్గాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న బండోనిగూడ నుంచి మద్దూరు లింక్ రోడ్డు నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేయటం ఆనందంగా ఉందని తెలిపారు. గతంలో ఒక మాజీ మంత్రి మద్దూరు నుంచి వ్యవ సాయ క్షేత్రానికి రోడ్డు వేసుకున్నారు కానీ పక్కనే 650 మీటర్ల దూరంలో ఉన్న బండోని గూడ కు మాత్రం రోడ్డు వేయ లేదు. తమ స్వార్ధానికి,అవసరానికి రోడ్డు వేసుకున్నారు. కానీ ప్రజల అవసరాన్ని పట్టించుకోలేదు అని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా వెంకమ్మ గూడ గ్రామంలో మల్లికార్జున స్వామి వారి దేవాలయం, మజీద్ మామిడి పల్లి గ్రామంలో సీతా రామ చంద్ర స్వామి దేవాలయం, వీర్లపల్లి గ్రామంలో శివాలయాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు,ఆయా గ్రామల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## రంజాన్ మాసంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి




రంగారెడ్డి. సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 27 రంజాన్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి ప్రతిమా సింగ్ అధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా యంత్రాంగంలోని వివిధ శాఖల సీనియర్ అధికారులు, మత పెద్దలు, రంగారెడ్డి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖఅధికారి కే . నవీన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. రంజాన్ సందర్భంగా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ఈ సమావేశం యొక్క లక్ష్యం. పవిత్ర రంజాన్ మాసంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా యంత్రాంగం అన్ని ప్రభుత్వ విభాగాలను సమావేశంలో ఆదేశించింది. ముఖ్యంగా విద్యుత్, నీరు, పారిశుధ్యం, భద్రత మరియు ఆరోగ్యం గురించి ఎటువంటి ఫిర్యాదులు అందకూడదని. దీనికోసం, ప్రతి విభాగం చురుగ్గా అప్రమత్తంగా ఉండాలి జిల్లా అదనపు కలెక్టర్ అధికా రులకు సూచించారు. రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ సెహ్రీ సమయాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలి. అదేవిధంగా, మసీదులు, ఈద్గాలు ఇతర ప్రదేశాల చుట్టూ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. రోడ్లపై సరైన లైటింగ్ ఏర్పాట్లు చేయాలి. రంజాన్ సందర్భంగా శాంతిభద్రతలను నిశితంగా పరిశీలించాలని సీనియర్ పోలీసు అధికారులను కోరారు. ముఖ్యంగా తరావీహ్, సెహ్రీ మరియు ఇఫ్తార్ సమయాల్లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కోకూడదు. ముఖ్యమైన మార్కెట్లు మరియు మసీదుల దగ్గర ట్రాఫిక్ వ్యవస్థను మెరుగుపరచాలని ట్రాఫిక్ పోలీసులకు ఆదేశాలు జారీ చేయబడ్డాయి, తద్వారా ప్రజలకు సౌకర్యంగా ఉం టుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మత పెద్దలు వారి సల హాలు ,సూచనలు జిల్లా యంత్రాంగానికి ఇవ్వడం జరిగింది. సమావేశం ముగింపులో, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ పవిత్ర రంజాన్ మాసంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. మరియు స్థానిక పరిపాల విభాగం సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

## హజ్రత్ జిందేషా దర్గాను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, బిల్యా నాయక్



చింతపల్లి. సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 27 దైవచింతనతో మానసిక ప్రశాంతత నెలకొంటుందని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామావ త్ రవీంద్ర కుమార్ , రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయకులు అన్నారు. బుధవారం చింతపల్లి మండలం పరిధిలోని గోడకొండ్ల గ్రామ సమీపంలో గల హజ్రత్ జిందేషా మదర్ సాహెబ్ దర్గాను దర్శించుకుని వారు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు భక్తులను ఉద్దేశించి వారు మాట్లాడారు. గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో ఇలాంటి ఉరుసు ఉత్సవ కార్యక్రమాలు హిందూ ముస్లింలు కలిసి ఐక్యతతో జరుపుకోవడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. కుల, మతాలు వేరైనా భక్తి భావంతో ఉరుసు ఉత్సవ కార్యక్రమాలు ఒక దగ్గర చేరి భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట స్థానిక మాజీ సర్పంచ్ కొండూరుశ్రీదేవి శ్రీనివాస్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుతోట నరసింహ, సీనియర్ నాయకులు బాదేపల్లి పులి రాజు గౌడ్, గ్యార పోశయ్య, నిరంజన్, ఇలియాస్, ఇబ్రహీం, అజీమ్, జట్ట జగన్, మల్లోజు గోపి, షేక్ పర్వీన్, వెంకటేష్,, దుర్గయ్య, కృష్ణ, జైపాల్ నాయక్, దర్గా కమిటీ సభ్యులు, షేక్ సుకూర్, సూర్ జంగయ్య, సూరి సత్తయ్య, ముజావర్, ఎండి అక్బర్, ఎండి జావేద్ తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



చందూర్ ఫిబ్రవరి 27 (సూర్య టుడే):

మునుగోడు మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది. మును గోడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు భీమనపల్లి సైదు లు, ఆలయ చైర్మన్ మునుకుంట్ల కిష్టయ్య, బోయ గాలయ, వేముల యాదగిరి, కోనేటి భూమయ్య, జాజుల శంకరయ్య, మునుకుంట్ల గోపాల్, పంతంగి రవి, నందిపాటి వెంకన్న, జాజుల నరసింహ, భీమనపల్లి కిష్టయ్య, భీమనపల్లి నరసింహ, బింగి శంకరయ్య, ఉమ్మేంతల మల్లయ్య, మేకల శేఖర్, వీరుడి శేఖర్, జాజుల సాయి, సింగిల్ మెట్ల బిక్ష, పాల్గొన్నారు.

## సాయిసూర్య దినపత్రిక కథనానికి అధికారుల స్పందన

- **డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన అధికారులు**
- **హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు**





తుర్కయంజాల్-సూర్య టుడే : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో పడకేసిన పారిశుధ్యం పేరుతో సాయిసూర్య దినపత్రికలో గురువారం ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. తమ సిబ్బందితో కలిసి హుటాహుటిన డ్రైనేజీ పనులకు మరమ్మతులు చేపట్టారు. గత వారం రోజులుగా రోడ్డుపై పారుతున్న మురుగునీటి దుర్వాసనతో ప్రజలు ఎంతగానో ఇబ్బంది పడ్డారు. సాయిసూర్య దినపత్రిక కథనంతో అధికారులు స్పందించి పనులు చేపట్టడంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

